# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 96

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | గురువారం 19 సెప్టెంబర్ 2024 | పేజీలు 6




## డిజిటల్ మీడియా కమిటీ సభ్యుడిగా..

# వొంటెల కృష్ణ

**మరో నలుగురికీ కమిటీల్లో చోటు**

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే- ఐజేయూ) అనుబంధ సోషల్ అండ్ డిజిటల్ మీడియా కమిటీ సభ్యునిగా వొంటెల కృష్ణ నియామకం అయ్యారు. ఈ మేరకు జరిగిన యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు కమిటీల్లో కరీంనగర్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టులకు అవకాశం కల్పించారు. జర్నలిస్టు రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులుగా బల్మూరి విజయసింహా రావు, ఎన్.మహేంద్ర చారి, రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యునిగా ఈద మధుకర్ రెడ్డి, జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యుడిగా చిగురుమామిడి మండలానికి చెందిన మారుతి ప్రకాష్ నియామకం అయ్యారు. హైదరాబాదులోని టీయూడబ్ల్యూజే రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు కే.విరహత్ అలీ ప్రతిపాదించగా, రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. నియామకానికి సహకరించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.విరహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యర్శి కే.రామనారాయణ, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





# తగ్గేదేలే..

- పోటీకి సై అని ప్రకటించిన అల్ఫోర్స్ అధినేత
- కాంగ్రెస్ పార్టీ టికెట్టుపై ఆశాభావం
- గ్రాడ్యుయేట్ల అండతో గెలుపుపై ధీమా

6

కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తాను నిలవడం ఖాయమని ప్రముఖ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తాను ఎన్నికల్లో పోటీ చేస్తానా లేదా అన్న అనుమానాలు అవసరం లేదని.. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో బలమైన గొంతుక వినిపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్టు తనకు దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన నరేందర్ రెడ్డి పోటీలో ఉండటం మాత్రం ఖాయమని తేల్చిచెప్పారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేనేలేదంటూ ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. బుధవారం కరీంనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విస్పష్టంగా తన అభిప్రాయాలను మీడియా సమక్షంలో పంచుకున్నారు. మూడు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణ కలిగిన విద్యాసంస్థలను నిర్వహిస్తూ వస్తున్న తనకు ఆస్తులు, ఫాంహౌజ్‌లు ఏమీ లేవని.. కేవలం విద్యాసంస్థలే తన ఆస్తులు అని ప్రకటించారు. కొందరు ఆస్తులు కాపాడుకోవడానికే తాను పోటీలో ఉంటున్నానని చేస్తున్న దుష్ప్రచారాన్ని నరేందర్ రెడ్డి ఖండించారు. కార్పొరేట్ విద్యా సంస్థలను తట్టుకొని తెలంగాణ ప్రాంతంలో నాణ్యమైన విద్యను ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని.. అలాగే ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేస్తున్న గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్‌లో గళమెత్తి తన వాదనను వినిపించడానికే పోటీలోకి దిగుతున్నానని ఆయన వివరించారు. గ్రాడ్యుయేట్లు, ప్రైవేటు టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై తనకు సంపూర్ణంగా అవగాహన ఉందని.. వాటి పరిష్కారానికి తాను కౌన్సిల్‌లో గొంతుకగా నిలుస్తానన్నారు.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్



## బిఆర్ఎస్ కార్పొరేటర్ బిజెపిలో చేరిక

కరీంనగర్ నగరపాలక సంస్థ 39వ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ కొండపల్లి సరిత-సతీష్ బుధవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బిజెపిలో చేరారు. సంజయ్ వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు.



## మంత్రి పొన్నం, పిసిసి చీఫ్ ఔదార్యం

(హుజూరాబాద్, ఎలగందల్ టైమ్స్)

మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హనుమకొండ పర్యటన ముగించుకొని హుజూరాబాద్ వెళ్తుండగా ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ వద్ద ద్విచక్ర వాహనం నుండి కింద పడిన వారి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ ఔదార్యం చూపించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని చూసి వెంటనే కాన్వాయ్ వాహనాలను ఆపి ప్రమాద బాధితులకు సిబ్బందితో తాగునీరు ఇప్పించి వెంటనే ప్రత్యేక వాహనంలో హాస్పిటల్‌కి తరలించారు.

## ఇందిరా చౌక్ వద్ద.. కాంగ్రెస్ నిరసన

4

## రిజర్వేషన్ల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: జాతీయ ఎస్సీ పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దావు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గారిని కలిసి శాతవాహన విశ్వవిద్యాలయంలో జరుగుతున్న రాజ్యాంగం ఇచ్చిన రిజర్వేషన్ల దుర్వినియోగం, అక్రమ నియామకాలు, అక్రమ పదోన్నతులు, అక్రమ మత ప్రచారాల మీద ఆధారాలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. శాతవాహన విశ్వవిద్యాలయంలో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ మరియు సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న డాక్టర్ అరసాన్ జయంతి తమిళనాడు రాష్ట్రానికి చెందిన కన్వర్ట్ క్రిస్టియన్ అయినప్పటికీ ఎస్సీ రిజర్వేషన్ ద్వారా ఉద్యోగం పొంది ముస్లిం వ్యక్తిని వివాహం చేసుకోవడం జరిగింది. ఇది రాజ్యాంగాన్ని ఉల్లంఘన చేసి ఒక నిజమైన ఈ తెలంగాణ గడ్డకు చెందిన దళిత బిడ్డకు అన్యాయం చేసింది. ఇంకా వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏ రవి, విజయ్ కుమార్, చిరంజీవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బోర్ వెల్ సౌకర్యం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ లో ఉన్నటువంట్డి ప్రభుత్వ పాఠశాలలో 400 మంది పైగా విద్యార్థులు చదువుతున్నారు మరి అలాంటి సమయంలో నీటి ఇబ్బందులతో కారా?న గడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మరుగుదొడ్ల వినియోగం లేక పాఠశాల ఇతర అవసరల కోసం నిటి కొరతతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గ్రహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ చారి నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మరియు స్థానిక కార్పోరేటర్ నక్క పద్మకృష్ణ దృష్టికి తీసుకుపోవడం వారు వెంటనే స్పందించి నగరపాలక సంస్థ నిధులతో బోర్ వెల్ వేయించడం జరిగింది.మాజీ మేయర్ రవీందర్ సింగ్, మరియు డివిజన్ కార్పోరేటర్ నక్క పద్మ కృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయుల సత్యనారాయణ చారి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంబించారు.పాఠశాల ఉపాధ్యాయులు కూర రమేశ్, నంది శ్రీనివాస్, సజ్జాద్ ఇఫ్తెఖార్, దరణికోట ప్రభాకర్ విద్యార్థుల తల్లిదండ్రులు గాలి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక వసతుల ఏర్పాట్ల పర్యవేక్షణ



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి. మునిశేఖర్ బుధవారం కరీంనగర్ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో జరుగుతున్న ఎలక్రికల్ బస్సులకు సంబంధించి మౌళిక వసతుల ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కను నాటారు. కరీంనగర్ రీజనల్ మేనేజర్ శ్రీమతి ఎన్. సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( మెకానికల్ ) కె. సత్యనారాయణ, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) ఎస్. భూపతిరెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ సి, హెచ్. వెంకటేశ్వర్లు, పర్సనల్ ఆఫీసర్ ఎం. చంద్రయ్య, డిపో మేనేజర్, కరీంనగర్ - 2 వి. మల్లయ్య పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం నాడు కలెక్టర్ తన ఛాంబర్ లో వర్చ్యువల్ గా నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి అని,మిషన్ పరివర్తన్లో భాగంగా గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్లు నిర్వహించాలి అని అన్నారు. బాయ్స్ హాస్టళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు.డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతోపాటు కళాశాలల్లో పాఠశాల లలో పరివార్తనా తీసుకొని వచ్చేందుకు కార్యక్రమాలు సమర్థవంతంగా చేపట్టాలని, మత్తు పదార్థాల బారిన పడటం వల్ల యువత బంగారు భవిష్యత్ నాశనమవుతుందన్నారు.జిల్లాలో డ్రగ్స్ నిర్మూల కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి స్కూల్ కాలేజీలలో మత్తు పదార్థాల నిర్మలన కు కమిటీలను ఏర్పాటు చేసి,విద్యార్థులు కు అన్ని రకాల మాదక ద్రావ్యల దూరంగా ఉండాలని, జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు వాలంటీర్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేయాలని కలెక్టర సూచించారు. నిర్వహించాలని అన్నారు .కాన్సియస్ క్లబ్ లు సమర్థవంతంగా పని చేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలి అని, గతంలో గంజాయి కేసు లో పట్టుబడ్డ వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలి అని అన్నారు ఈ సమావేశం బాలమణి పవన్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్లో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

- **33 వ డివిజన్ భగత్ నగర్ లో జై భూన్ యూత్ ఆద్వర్యంలో మిలాద్ ఉన్ నబీ వేడుకలు**
- **ముఖ్య అతిథిగా హాజరై... అన్నదానం చేసిన మేయర్ యాదగిరి సునీల్ రావు**
- **ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నభీ శుభాకాంక్షలు తెలిపిన మేయర్.**



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజును గుర్తుచేసుకుంటూ ముస్లిం మైనారిటీ సోదరులు సంతోషంగా జరుపుకునే పండగ మిలాద్ ఉన్ నభీ అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో మిలాద్ ఉన్ నభీ వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని 33 వ డివిజన్ భగత్ నగర్ లో జై భూన్ యూత్ ఆద్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన ఆద్వర్యంలో ముస్లిం సోదరులకు, కాలనీ వాసులకు మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... ఈద్ మిలాద్ ఉన్ నభీ పండగను దేశ వ్యాప్తంగా సంతోషంగా జరుపుకోవడం సాంప్రదాయం అన్నారు. ప్రవక్త బోధనలను గుర్తు చేసుకుంటూ.. ప్రార్థనలు అల్లా దీవెనలు పొందుతారని తెలిపారు. నగరంలోని ముస్లిం సోదరులకు మిలాద్ ఉన్ నభీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భూన్ యూత్ అధ్యక్షులు మహమ్మద్ హామీద్, ఆమీర్, అన్సారీ, ఖాలీద్, సమీర్, అల్తాబ్, తాహేర్, సల్మాన్, ఇర్ఫాన్, ఆసిఫ్, సువాన్, రహీమ్, షరీఫ్, అర్షద్, ఆయాన్, పవాజ్ తదితరులు పాల్గొన్నారు

# యోగా క్రీడాకారులకు కేంద్ర మంత్రి అభినందన



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి యోగాసనా క్రీడలో ఓవరాల్ చంపియన్షిప్ సాధించిన కరీంనగర్ క్రీడాకారులని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలంగాణ యోగ అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అభినందించారు ఈనెల 14,15 తేదీలలో హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కరీంనగర్ క్రీడాకారులు అద్వితీయ ప్రతిభ కనబరిచి 116 పాయింట్ల తో ఓరల్ ఛాంపియన్షిప్ సాధించారు ఈ పోటీలో ఏడుగురు స్వర్ణ పథకాలు 9 మంది రజత పథకాలు ఏడుగురు కాంస్య పథకాలు సాధించిన క్రీడాకారులను బుధవారం కరీంనగర్లో కేంద్రమంత్రి ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి యోగాలో జిల్లా కీర్తిని దశాబ్దాలుగా ఆధిపత్యాన్ని కొనసాగించడం విశేషం అన్నారు మిగతా క్రీడలతో పోలిస్తే యోగ మన భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక అని ప్రతి ఒక్కరూ యోగాలో భాగస్వాములు కావాలని అన్నారు జాతీయ స్థాయిలో సైతం జిల్లా క్రీడాకారులు పథకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు తెలంగాణ యోగ అసోసియేషన్ చైర్మన్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా జిల్లా యోగా అసోసియేషన్ క్రీడాకారుల సంక్షేమమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధమైన శిక్షణతోనే రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలుస్తున్నామన్నారు అందుకు కృషి చేస్తున్న కోచులను ఆయన అభినందించారు జాతీయ స్థాయిలో పథకాలు సాధించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి ఉపాధ్యక్షులు కన్న కృష్ణ కోచులు రామకృష్ణ మల్లేశ్వరి ఆనంద్ కిషోర్ స్వరూప చార్యులు తదితరులు పాల్గొన్నారు


జాతీయ సంస్థ
NABH
గుర్తించిన
సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
ఫార్చ్యూన్
మెడ్‌కేర్ హాస్పిటల్
RAY OF HOPE
సివిల్ హాస్పిటల్ ప్రక్కన, కరీంనగర్
BEST
HOSPITAL
DOCTORS
INFRASTRUCTURE
HELPLINE 9985 104 108

## ఎంఎస్ఎంఈలకు ఊతమిచ్చేలా సర్కార్ పాలసీ



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ)ను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విధానం ఆ పరిశ్రమల ఆర్థిక పరిపుష్ఠికి ఊతమిచ్చేలా ఉందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.పారిశ్రామికరంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశంలో, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరిశ్రమల శాఖ ద్వారా రూపొందించడం, దాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం ముదావహమని ఆయన పేర్కొన్నారు. ఈ నూతన పాలసీ ద్వారా సూక్ష్మ, చిన్న,మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఎస్జీఎఫ్ పోటీలలో సిద్ధార్థ విద్యార్థుల ప్రభంజనం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఇటీవల ఎస్జీఎఫ్ కరీంనగర్ అర్బన్ మండల స్థాయి క్రీడాపోటీలు ఈ నెల 9వ తేదీ నుండి 17 తేదీ వరకు అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో స్థానిక మంకమ్మతోట, భగత్నగర్లోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు చదువులోనే కాదు ఆటలలో కూడా ముందుంటామని సత్తా చాటారు. జూనియర్ వాలీబాల్ బాలికల విభాగంలో మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించగా సీనియర్ వాలీబాల్ బాలికల విభాగంలో ద్వితీయ స్థానాన్ని జూనియర్ కబడ్డీ బాలికల విభాగంలో ద్వితీయ స్థానాన్ని, సీనియర్ ఖోఖో బాలికల విభాగంలో ద్వితీయ స్థానాన్ని, సీనియర్ కబడ్డీ బాలుర విభాగంలో ద్వితీయ స్థానాన్ని, జూనియర్ వాలీబాల్ బాలుర విభాగంలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. లపాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డిగారు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం మరియు ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై ప్రతినబూనిన కొడిమ్యాల విద్యార్థులు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు స్వచ్ఛ్ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు తాము స్వచ్ఛత పాటిస్తామని ప్రతినిబూనారు. అంతకుముందు అంగడి బజార్ లోని చౌరస్తాలో విద్యార్థులు మానవహారం గా ఏర్పడి స్వచ్ఛతపై నినాదాలు చేశారు. తాము చెత్త వేయమని ,పరిసరాల పరిశుభ్రతకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ విజయేంద్ర మాట్లాడుతూ విద్యార్థులలో స్వచ్ఛత ,పరిసరాల పరిశుభ్రతపై అవగాహన వర్ధన్,ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజా మల్లయ్య ఉపాధ్యాయులు ,సురేష్ లతో పాటు 6వ నుండి 9వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తీరుతాం

- **పిడికెడు మందికి భయపడేది జాతీయ పార్టీ అవుతుందా?**
- **ఒవైసీకి భయపడి విమోచన దినోత్సవం జరపకపోవడం సిగ్గు చేటు**
- **తెలంగాణ విమోచన దినోత్సవ చరిత్రను నేటి తరానికి తెలియజేయకపోవడం బాధాకరం**
- **కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ లో సీబీసీ నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన బండి సంజయ్ కరీంనగర్ : "మావల్లే తెలంగాణ వచ్చింది. మేం బిల్లు పెడితేనే తెలంగాణ వచ్చిందని చెప్పుకుంటున్న పార్టీలు తెలంగాణ విమోచనం కోసం జరిగిన పోరాటాలను నేటి తరానికి తెలియజేయకపోవడం బాధాకరం"అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే...ఆ సమయంలో తెలంగాణకు స్వాతంత్ర్యం ఎందుకు రాలేదు? దానికి కారకులెవరు? తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చింది? అనే విషయాలను నేటి తరానికి పూర్తిగా తెలియజేయలేకపోవడం విడ్డూరమన్నారు. రజాకార్ల వారసత్వ పార్టీ ఎంఐఎంకు భయపడి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపడం లేదన్నారు. "పిడికెడు మంది ఉన్న దరిద్రపు పార్టీ ఎంఐఎం. ఆ పార్టీకి భయపడేది జాతీయ పార్టీ అవుతుందా? ఉద్యమ పార్టీ అవుతుందా?"అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే హైదరాబాద్ లో సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తీరుతామని చెప్పారు.తెలంగాణ విమోచన దినోత్సవాల నేపథ్యంలో కరీంనగర్ లోని టీఎన్జీవోస్ భవన కళ్యాణ మండపంలో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ యొక్క సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని అధ్యక్షతన ఏర్పాటు చేసిన 'ఫొటో ఎగ్జిబిషన్'ను కేంద్ర మంత్రి ప్రారంభించారు.బండి సంజయ్ మాట్లాడుతూ "నిజాం నిరంకుశ పాలన నుండి హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసేందుకు మన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను ప్రజలకు గుర్తు చేయడమే ఈ ఫొటో ఎగ్జిబిషన్ లక్ష్యం. కొమరం భీం, చాకలి ఐలమ్మ, స్వామి రామానంద తీర్థ, కొండా లక్ష్మణ్ బాపూజీ తదితరుల పోరాటాల చరిత్రను స్మరించుకునే అవకాశం ఈ ఎగ్జిబిషన్ ద్వారా కలుగుతోంది."అని చెప్పారు. రజాకార్ల ఆకృత్యాలతోపాటు సర్దార్ పటేల్ ఆధ్వర్యంలో ఆపరేషన్ పోలో నిర్వహించి హైదరాబాద్ సంస్థానికి విముక్తి కలిగించిన ప్రధాన సంఘటనలతో పటేల్ ముమ్మాటికీ తమకు కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ అధికారి శ్రీధర్ సూరునేని, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా చౌక్ వద్ద కాంగ్రెస్ నిరసన



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారిపై ఢిల్లీ బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీ దర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం.. రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బీజేపీ నేత తన్వీవిందర్ సింగ్ బహిరంగ వ్యాఖ్యలు చేసినా ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. ప్రధాన మంత్రి మోడీ కానీ, హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా కానీ ఈ విషయంలో కనీసం స్పందించలేదు. ఈ విషయాలపై దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నగరంలోని ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టడంతో పాటు మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడంజరిగింది_కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిమాట్లాడుతూ..లిరాహుల్ గాంధీ గారిపై బీజేపీ నేతలు వరసగా తీవ్రమైన వ్యాఖ్యలను చేస్తున్నారు. ప్రకటనలు, హింస ను ప్రేరేపించే విదంగా ఉన్న ప్రసంగాలుప్రజాస్వామిక దేశంలో ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉంది.శివసేన ఎంపీ ఒకరు రాహుల్ గాంధీ నాలుక కొస్తే 11 లక్షల రూపాయలు బహుమానం ఇస్తాననిప్రకటించారు. బీజేపీకి చెందిన (పంజాబ్ ) కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టు రాహుల్ గాంధీ అతిపెద్ద టెర్రరిస్ట్ అని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీకి చెందిన మాజీ ఎమ్మెల్యే తన్వీదర్ సింగ్ రాహుల్ గాంధీ కి వారి నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతే పడుతుందని అనుచిత వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధి గారిపై బీజేపీ బెదిరింపులకు, మానసిక దాడికి దిగుతుంది. బీజేపీ కి ప్రధాని మోదికి, హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా గార్లకు రాజ్యాంగంపైన చట్టలపైన చిత్తశుద్ధి, నమ్మకం ఉంటే, ఈ ముగ్గురు దోషులను పార్టీ నుంచి బహిష్కరించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. తదితరులు పాల్గొన్నారు.

# 27న ఎస్ఎఫ్ఐ విద్యార్థి మహాగర్జన

- **ఈనెల 27 న జరిగే ఎస్ఎఫ్ఐ విద్యార్థి మహా గర్జన ను జయప్రదం చేయండి**
- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్**



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మంకమ్మతోట లోని జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం ఎనిమిది నెలలు గడిచిన రాష్ట్ర విద్య రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయట్లేదు.హాస్టల్ వసతులు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటిని సొంత భవనాలుగా నిర్మించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జిలను 3 వేలకు పెంచాలని,పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు.

# బీజేపీ కార్యకర్తలకు మోదీ బర్త్ డే 'తోఫా'

- ఎంపీ ఎన్నికల్లో 80 శాతానికిపైగా ఓట్లు నమోదు చేసినోళ్లకు బండి 'ప్రజాస్వామ్య కానుక'
- కరీంనగర్ ఎంపీ సెగ్మెంట్ లోని 222 పోలింగ్ బూత్ కమిటీలను ఘనంగా సన్మానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు వేడుకలు కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు బీజేపీ కార్యకర్తలకు 'ప్రజాస్వామ్య కానుక'ను అందించారు. అదేమిటంటే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో 80 శాతం అంతకంటే ఎక్కువ పోలింగ్ ను నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను గుర్తించి ఘనంగా సన్మాంచారు. నగదు ప్రోత్సహకాన్ని సైతం అందించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో గత కొంత కాలంగా ఎన్నికల పోలింగ్ శాతం నానాటికీ పడిపోతుండటంతో ఒకవైపు ఎన్నికల సంఘం ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అనేక చర్యలు చేపట్టింది. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదు. హైదరాబాద్, సికింద్రాబాద్ సహా నగరాలు, పట్టణాల్లో పోలింగ్ శాతం 50, 60 శాతం దాటడం లేదు. ఇది గమనించిన బండి సంజయ్ మొన్నటి ఎంపీ ఎన్నికల సందర్భంగా "మీకు నచ్చితే ఏ పార్టీకైనా ఓటేయండి. అభ్యంతరం లేదు. కానీ తప్పనిసరిగా ఓటు మాత్రం వేయండి.' అని పిలుపునిచ్చారు. అదే సమయంలో బీజేపీ కార్యకర్తలకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. "నా పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా ఏ పోలింగ్ బూత్ లోనైతే 80 శాతం, అంతకుమించి ఓట్లు పోలవుతాయనే ఆ పోలింగ్ బూత్ కమిటీ బాధ్యులకు ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు ప్రోత్సాహకంతోపాటు ఘనంగా సత్కరిస్తా"అని ప్రకటించారు. ఈ నేపథ్యలో ఎన్నికల ఫలితాల అనంతరం ఏ పోలింగ్ బూత్ లో 80 శాతనికిపైగా ఓట్లు పోలయ్యాయనే వివరాలను సేకరించారు. ఒకటి రెండు కాదు... ఏకంగా 222 పోలింగ్ బూత్ లలో ఏకంగా 80 శాతం అంతకంటే ఎక్కువ ఓటింగ్ నమోదైనట్లు జాబితా రూపొందించారు. కొన్ని పోలింగ్ బూత్ లలో బీజేపీకి తక్కువ ఓట్లు పోలైనట్లు గుర్తించినప్పటికీ, వాటిని కూడా ఈ జాబితాలో చేర్చారు. నరేంద్రమోదీ జన్మదిన వేడుకల సందర్భంగా బీజేపీ పక్షం రోజుల పాటు 'సేవా పఖ్వాడ' పేరిట అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈరోజు సాయంత్రం కరీంనగర్ లోని ఈఎన్ గార్డెన్ లో ఆయా పోలింగ్ బూత్ కమిటీ సభ్యులందరినీ పిలిపించి వారిని ఘనంగా సన్మానించారు. నగదు బహుమతి అందజేసి ప్రోత్సహించారు. బీజేపీ కార్యకర్తల కష్టం ఫలితంగానే తన పార్లమెంట్ పరిధిలో 222 పోలింగ్ కేంద్రాల్లో అత్యధిక ఓట్లు పోలయ్యాయన్నారు. గత ఎన్నికల్లో తనను ఓడించాలని కేసీఆర్, రేవంత్ రెడ్డి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎక్కువసార్లు పర్యటించారని, అయినప్పటికీ కార్యకర్తల శ్రమ ఫలితంగా 2 లక్షల 20 వేలకుపైగా మెజారిటీ వచ్చిందన్నారు.

# జిల్లా కోర్టును సందర్శించిన నరేందర్ రెడ్డి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: న్యాయవాద వృత్తి చాలా విలువైనదని మరియు ప్రముఖమైనదని కరీంనగర్ నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రుల నియోజక వర్గ %మీాజ% అభ్యర్థి అల్ఫోర్స్ డా?వి. నరేందర్ రెడ్డి గారు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టును సందర్శించి న్యాయవాదులను కలిసి వారి అభ్యర్థిత్వాన్ని బలపర్చాలని మరియు మొదటి ప్రాధాన్యత ఓటు తనకే వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావేత్తనైన తనకు రాబోయే యం.యల్.సి ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని మరియు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని న్యాయవాదులను అభర్థించారు. తను యం.యల్.సి గా గెలిచినట్లైతే ప్రస్తుతం ఉన్న వ్యక్తిగత భీమా



2,00,000/- నుండి 10,00,000/- వరకు పెంచే ప్రయత్నం చేస్తానని, న్యాయవాదులకు వారి కార్యకలాపాలను కొనసాగించడానికై మరియు వివిధ కార్యక్రమాలను చేపట్టడానికై ప్రత్యేక భవనాన్ని నిర్మిస్తానని, మహిళా న్యాయవాదులకు ప్రత్యేక భవనాన్ని నిర్మిస్తామని ముఖ్యంగా నూతనంగా వృత్తిలో అడుగుపెట్టిన వారికి ప్రభుత్వం వారి నుండి నెలకు రూ?5,000/- లు స్టైఫండ్ రూంపంలో ఇచ్చేటట్లుగా ఒత్తిడి తెస్తానని హామి ఇచ్చారు. న్యాయవాదులకు సమస్యలు ఉన్నట్లైతే వారి సమస్యలను వినిపించడానికై గళం విప్పడానికై తాను ఎల్లప్పుడు ముందుంటానని ప్రకటించారు. న్యాయవాదుల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో అనేక సంచలన విజయాలను నమోదు చేస్తూ ఐకాన్ గా నిలుస్తున్న నరేందర్ రెడ్డి గారిని వారందరు ఘనంగా సత్కరించారు.

# రాహుల్ పై అనుచిత వ్యాఖ్యలు సహించం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోకసభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇక నుంచి తాము సహించబోమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో హెచ్చరించారు. రాహుల్ గాంధీ పై బీజేపీ మాజీ శాసనసభ్యుడు తన్వీదర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ బయటకు వస్తే బయటకు వస్తే చంపేస్తామని, ఇందిరా గాంధీకి పట్టిన గతే రాహుల్ గాంధీకి పడుతుందని బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవనిగా పరిగణించాలని



ఆయన పేర్కొన్నారు. హింసను ప్రేరేపించేలా నేరపూరిత వ్యాఖ్యలు చేసిన తన్వీదర్ సింగ్ పై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాలు స్పందించకపోవడం, కేంద్రంగాని, బీజేపీ అధిష్టానం గాని తన్వీదర్ సింగ్ పై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ నేతలు కొందరు పథకం ప్రకారం రాహుల్ గాంధీపై తప్పుడు ప్రచారం సాగిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. ఇక ముందు రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని ఆయన మరోమారు హెచ్చరించారు.

## అవినీతి అధికారులపై చర్యలేవీ...?



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ నగరపాలక సంస్థ అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందని...అవినీతికి పాల్పడుతున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని 41వ డివిజన్ కార్పొరేటర్ బండారి వేణు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బుధవారం కార్పొరేషన్ కమిషనర్ చాహల్ బాజ్ పేయికి ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. నగరంలో స్మార్ట్ సిటీ పనుల్లో భాగంగా చేపట్టిన కిసాన్ నగర్ లోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్, గీతాభవన్ జంక్షన్ అభివృద్ధి, వన్ టౌన్ జంక్షన్, హౌజింగ్ బోర్డు కాలనీ చౌరస్తా జంక్షన్ అభివృద్ధి, పెద్దపల్లి బైపాస్ తీగల వంతెన చౌరస్తా జంక్షన్, సదాశివపల్లి జంక్షన్ల అభివృద్ధి పనుల్లో అడ్డగోలుగా అవినీతి జరిగిందన్నారు. ఈ విషయంపై సాక్ష్యాధారాలతో నిరూపిస్తూ.. గతంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేదని బండారి వేణు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై అంచనాలు పెంచుకుంటున్నారని ఆయన ఆరోపించారు.జేబుల్లోకి వెలుతుందని తెలిపారు. అవినీతికి పాల్పడుతున్న ఇంజనీరింగ్ అధికారులపై, అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై ఎందుకు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారో తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే కార్పొరేషన్ కమిషనర్ స్పందించి కార్పొరే జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి బాద్యులను కఠినంగా శిక్షించి డిమాండ్ చేశారు.

## ఫ్రీ షుగర్ టెస్ట్ క్యాంప్




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: మార్క్ ఫెడ్ గ్రౌండ్లో ఈ రోజు ఉచిత చెక్కర పరీక్ష ఉదయ6-00 గంటల నుండి 8.00 వరక సుమారు 105 మందికి షుగర్ టెస్ట్ చెయనైనది ఈ క్రార్యక్రమములో భూర్లవిద్యాసాగర్ అధ్యక్షులు, అంబటి రవిందర్ రాజు కార్యదర్శి , పాతవిశ్వనాథం ట్రెజరర్, క్యాంప్ ప్రోగ్రాం చైర్మన్ లయన్ లి శ్రీపతి వెంకటేశం ఆధ్వర్యంలో ఫ్రీ క్యాంప్ నిర్వహణకు అనుబంధ సభ్యులు లయన్ రామేశ్వరరావు మేచినేని, లయన్ జిల్లా కృష్ణమూర్తి లయన్ సల్వాజి తిరుపతి లయన్ జె శంకరయ్య మరియు లయన్ మెంబర్స్, పాత శేఖర్, శంకరయ్య, బాలకిషన్, రాం లింగారెడ్డి, వడ్లకొండ రాములు, తిరుపతి గార్లు పాల్గొని విజయవంతం చేసినారు.

## బీఆర్ఎస్ నేత హరిశంకర్‌పై ఎఫ్ఐఆర్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు, కరీంనగర్ డిప్యూటీ మేయర్ భర్త చల్లా హరిశంకర్ పై కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. గణేశ నిమజ్జనం సందర్భంగా నగరంలోని రాంనగర్ ప్రాంతంలో నిమజ్జన శోభాయాత్ర జరుగుతున్న సందర్భంలో తమ ప్రాంతానికి చెందిన ర్యాలీకి అడ్డంగా రాంనగర్ కు చెందిన వినాయక ఊరేగింపు రావడంతో ఆగ్రహంతో ఊగిపోయిన చల్ల హరిశంకర్ గుగులోతు శ్రీకాంతానాయక్ పై దురుసుగా ప్రవర్తించడంతోపాటు "లంబడోడా మా కులానికి చెందిన గణపతి వస్తున్నది.అంటూ దూషించడంతో గుగులోతు శ్రీకాంత్ నాయక్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## బండి సంజయ్ కి టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో అభినందనలు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: స్థానిక కరీంనగర్లోని టీఎన్జీవోస్ కమ్యూనిటీ హాల్లో జరిగినటువంటి అధికారిక కార్యక్రమైనటువంటి తెలంగాణ విమోచన ఛాయాచిత్ర ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి కేంద్రమంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 28న జాతీయ లోక్ అదాలత్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో ఈనెల 28 న జాతీయ లోక్ అదాలత్ లు నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి వెంకటేష్ తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ లో బుధవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో 23 వేల పైగా కేసులు కోర్టుల్లో పెండింగ్ లో ఉన్నాయని వాటిలో లోక్ అ దాలతులలో రాజీ చేయదగిన 3000 కేసులను గుర్తించి వాటిలోని 2051 కేసులలో కక్షిదారులకు నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, బ్యాంకు, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద కేసులతో పాటు కోర్టుకు రాని కేసులను కూడా పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు . డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను దినిలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్లు పరిష్కరిస్తారని, మొదటిసారిగా కన్జ్యూమర్ ఫోరంలో పెండింగ్ లో వున్న కేసులను కూడా ఈ లోక్ అ దాలత్ లో పరిష్కరిస్తామని తెలిపారు. లోక్ అదా లతులలో రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే అప్పీలు ఉండదని సమయం,డబ్బు వృధా కాకుండా ఉంటుందని తెలిపారు. రాజీయే రాజమార్గంగా కక్ష దారులు ఈ లోక్ అదాలత్ లను సద్వినియోగపరుచుకొని వారిపై కేసులను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు.

## తన్వీదర్ సింగ్ ను వెంటనే అరెస్టు చేయాలి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఢిల్లీ బీజేపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే తన్వీదర్ సింగ్ ను ఆ పార్టీ నుంచి అధిష్టానం వెంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బిజెపి పెద్దల అండతో రెచ్చిపోయి తన్వీదర్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఈ వాక్యాలను ఢిల్లీ పోలీసులు సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేసి ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# తగ్గేదేలే.. పోటీకి సై అని ప్రకటించిన అల్ఫోర్స్ అధినేత





- కాంగ్రెస్ పార్టీ టికెట్టుపై ఆశాభావం...
- గ్రాడ్యుయేట్ల అండతో గెలుపుపై ధీమా...

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తాను నిలువడం ఖాయమని ప్రముఖ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. తాను ఎన్నికల్లో పోటీ చేస్తానా లేదా అన్న అనుమానాలు అవసరం లేదని.. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో బలమైన గొంతుక వినిపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ టికెట్టు తనకు దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన నరేందర్ రెడ్డి పోటీలో ఉండటం మాత్రం ఖాయమని తేల్చిచెప్పారు. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేనేలేదంటూ ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. బుధవారం కరీంనగర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విస్పష్టంగా తన అభిప్రాయాలను మీడియా సమక్షంలో పంచుకున్నారు. మూడు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణ కలిగిన విద్యాసంస్థలను నిర్వహిస్తూ వస్తున్న తనకు ఆస్తులు, ఫాంహౌజ్ లు ఏమీ లేవని.. కేవలం విద్యాసంస్థలే తన ఆస్తులు అని ప్రకటించారు. కొందరు ఆస్తులు కాపాడుకోవడానికే తాను పోటీలో ఉంటున్నానని చేస్తున్న దుష్ప్రచారాన్ని నరేందర్ రెడ్డి ఖండించారు. కార్పొరేట్ విద్యా సంస్థలను తట్టుకొని తెలంగాణ ప్రాంతంలో నాణ్యమైన విద్యను ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని.. అలాగే ప్రైవేటు విద్యా సంస్థల్లో పని చేస్తున్న గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్ లో గళమెత్తి తన వాదనను వినిపించడానికే పోటీలోకి దిగుతున్నానని ఆయన వివరించారు. గ్రాడ్యుయేట్లు, ప్రైవేటు టీచర్లు, నిరుద్యోగుల సమస్యలపై తనకు సంపూర్ణంగా అవగాహన ఉందని.. వాటి పరిష్కారానికి తాను కౌన్సిల్ లో గొంతుకగా నిలుస్తానన్నారు.

### రాజకీయ పునరావాసంగా మారింది...

గ్రాడ్యుయేట్లకు ప్రత్యేకంగా శాసనమండలిలో ఒక స్థానం ఉన్న విషయం కూడా తెలియదని.. గత ఎన్నికల్లో కేవలం లక్ష మంది మాత్రమే తమ ఓటు హక్కు నమోదు చేసుకోవడం తాను గుర్తించానని నరేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల గురించి తర్వాత ఆలోచిద్దామని.. ముందుగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. రాజకీయ



నాయకులు ఇతర ఎన్నికల్లో ఓడిపోతే ప్రత్యామ్నాయంగా ఎమ్మెల్సీకి పోటీ చేసి గెలుపొందగానే తమ దారి తాము చూసుకుంటున్నారే తప్ప తమకు ఓట్లేసి గెలిపించిన గ్రాడ్యుయేట్ల గురించి కనీసం ఆలోచన చేసిన వారే లేకుండా పోయారన్నారు. కేవలం రాజకీయ పునరావాసంగానే ఎమ్మెల్సీ పదవులు మారాయని నరేందర్ రెడ్డి విమర్శించారు. ఈ పరిస్థితి మారాలనే ఉద్దేశ్యంతోనే తాను ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలువాలని నిర్ణయానికి వచ్చానని.. ఏ జిల్లాకు వెళ్ళినా అన్ని వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందని నరేందర్ రెడ్డి వివరించారు.

### నూతన విద్యావిధానం చారిత్రాత్మకం...

విద్యారంగంలో అనేక మార్పులు వస్తున్నాయని ప్రత్యేకంగా నూతన విద్యావిధానంలో చాలా చక్కటి మార్గదర్శకాలను రూపొందించడమే కాకుండా అందరికి విద్య అందేటట్లుగా ప్రణాళికను రూపొందించాలని కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి కోరారు. స్థానిక ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ప్రైవేట్ జూనియర్, డిగ్రి మరియు పి.జి కళాశాలల అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ నిర్వహించిన నూతన విద్యా విధానం సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేడు సమాజంలో అన్ని రంగాలలో చాలా మార్పులు వస్తున్నాయని ప్రత్యేకంగా విద్యా రంగంలో చారిత్రాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవడమే కాకుండా వాటిని అమలుపర్చి అత్యుత్తమంగా ఉద్యోగంలో కొనసాగి ఆదర్శంగా నిలువాలని సూచించారు. ప్రతి ఒక్కరు మార్గదర్శకాలను పాటించి విద్యార్థులకు చాలా చక్కగా భోదించి బావిపౌరులుగా తీర్చిదిద్ద వల్సిన అవసరం ఎంతగానో ఉందని గుర్తు చేశారు. నిపుణుల ద్వారా రూపొందించబడిన నూతన విద్యావిధానం భారత దేశ విద్యా వ్యవస్థకు ఒక గొప్ప వరం అని చెప్పవచ్చునన్నారు. రాబోయేటువంటి పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేస్తున్న తనకు పట్టభద్రులందరు ఐక్యంగా ఉండి మద్దతు ఇవ్వాలని కోరారు. అధ్యాపకులకు ఎదురవుతున్న పలు సమస్యలకు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఆరోగ్య భీమా, ప్రభుత్వ నియామకాల్లో ప్రాధాన్యం కల్పించడం మరియు అన్ని రకాలుగా అధ్యాపకులు వృత్తి అభివృద్ధికై తోడుంటానని, సమస్యల పరిష్కారం కొరకు ఎల్లప్పుడు గళం విప్పుతానని చెప్పారు. అధ్యాపకుల వృత్తికి వన్నె తెస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని పలు కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు ఘనంగా సత్కరించి రాబోయే యం.యల్.సి ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టి.పి.జె.ఎ జిల్లా ప్రతినిధులు ప్రభాకర్ గౌడ్, వెంకట్, అధ్యాపకులు సంఘం ప్రతినిధులు మాసం రత్నాకర్ రెడ్డి, రాజేశ్వర్, టి.పి.డి.యం.ఎ ప్రతినిధులు రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్ మరియు పలువురు కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### న్యాయవాదులకు అండగా ఉంటానని హామీ...

న్యాయవాద వృత్తి చాలా విలువైనదని నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టును సందర్శించి న్యాయవాదులను కలిసి తన అభ్యర్థిత్వాన్ని బలపర్చాలని, మొదటి ప్రాధాన్యత ఓటు తనకే వేయాలని కోరారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే యం.యల్.సి ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని న్యాయవాదులను అభ్యర్థించారు.

తను యం.యల్.సి గా గెలిచిన వెంటనే ప్రస్తుతం ఉన్న వ్యక్తిగత భీమా 2 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచే ప్రయత్నం చేస్తానని, న్యాయవాదులకు కార్యకలాపాలను కొనసాగించడానికి వివిధ కార్యక్రమాలను చేపట్టడానికై ప్రత్యేక భవనాన్ని నిర్మిస్తానని, మహిళా న్యాయవాదులకు ప్రత్యేక భవనాన్ని నిర్మిస్తామని హామి ఇచ్చారు. నూతనంగా వృత్తిలో అడుగుపెట్టిన వారికి ప్రభుత్వం వారి నుండి నెలకు ఐదు వేల రూపాయలు స్టైఫండ్ రూపంలో ఇచ్చేటట్లుగా ఒత్తిడి తెస్తానని హామి ఇచ్చారు. న్యాయవాదులకు సమస్యలు ఉన్నట్లైతే వారి సమస్యలను వినిపించడానికై గళం విప్పడానికై తాను ఎల్లప్పుడు ముందుంటానని ప్రకటించారు. విద్యారంగ అభివృద్ధికి కృషి చేసినట్లుగానే న్యాయవాదుల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి, కార్యదర్శి భీమాసాహెబ్, వంశీ, పలువురు న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.